## సుదర్శన్ రెడ్డి, షబ్బీర్ అలీ లను కలిసిన యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు విపుల్ గౌడ్

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: నిజామాబాద్ యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన విపుల్ గౌడ్ ఆదివారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీని హైదరాబాద్ లోని వారి నివాసాల్లో కలిసి సన్మానించారు ఈ సందర్భంగా ఎన్నికల్లో గెలిచిన విపుల్ గౌడ్ ను వారు అభినందించారు.






జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతి అక్షరం - ప్రజాల కోసం

నిజామాబాద్

సోమవారం 9 డిసెంబర్ 2024 www.prajajyothinews.com పేజీలు :04


# రాజకీయాల్లో సంచార జాతులకు అవకాశాలు ఇవ్వాలి

**కాంగ్రెస్ ప్రభుత్వం డీఎస్పీ గంగాధర్ కు ఎమ్మెల్సీ సీటు కేటాయించాలి.. డీఎస్పీ మదనం గంగాధర్ కు సంచార జాతుల పూర్తి మద్దతు**




ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో: కాంగ్రెస్ ప్రభుత్వం డీఎస్పీ గంగాధర్ కు ఎమ్మెల్సీ సీటు కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర సంచార జాతుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు తిపిరి శెట్టి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సింగజ్యోగి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం సంచార జాతుల జిల్లా అధ్యక్షులు, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ద్యా రంగుల నాగేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సంచార జాతుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు తిపిరి శెట్టి శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి సింగజ్యోగి శ్రీనివాస్ మాట్లాడుతూ.. రాష్ట్రం లో బీసీలు 52 కులాలు,12 శాతం జనాభా, ఎస్ సి లు 10 కులాలు ఎస్సీ జనాభా లో 20 శాతం, ఎస్టీ లు 4 కులాలు, ఎస్టీ లలో 10 శాతం జనాభా, మైనారిటీ 14 కులాలు బీసీ కులాల్లో సంచార జాతులుగా ఉన్నాయని అన్నారు. మా సంచార జాతుల నుంచి ఉన్నతమైన ఉద్యోగాన్ని సాధించి మా జాతుల కోసం పోరాటం చేస్తూ ఎన్నో సేవలు అందించిన డీఎస్పీ మదనం గంగాధర్ కు మా పూర్తి మద్దతు తెలుపుతున్నానని అన్నారు.అరు ఎమ్మెల్సీ లలో మాకు రిజర్వేషన్ ఇవ్వకున్న విద్య వేత్త, ఉద్యోగానికి వి ఆర్ ఎస్ తీసుకొని పట్టభద్రుల ఎన్నికల్లో అభ్యర్థిగా ముందుకు వస్తున్నారని. ప్రభుత్వం అండగా నిలిచి ఎమ్మెల్సీ గా అవకాశం కల్పించాలని కోరుతున్నామన్నారు. ఎమ్మెల్సీ స్థానాలలో వాటిని మాకు కేటాయించాలని కోరుతున్నామన్నారు. సంచార జీవిగా బాల కార్మికుడిగా న్యూస్ పేపర్ బాయ్ గా, విద్యార్థి నాయకుడిగా క్రీడాకారుడిగా పోలీస్ అధికారిగా ప్రజారక్షకుడిగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేసి రాజకీయంగా పట్టభద్రులకు న్యాయం చేయాలని సంకల్పంతో ముందుకు వస్తున్న డీఎస్పీ గంగాధర్ను గెలిపించాలన్నారు. కష్టాలు తెలిసిన వ్యక్తిని గెలిపిస్తే ప్రజా గొంతుకై ప్రజలకు సేవలందిస్తారన్నారు. ఈ సమావేశంలో ఎస్. బీమ్ రాజ్,వేముల రఘు, బత్తుల నాగేష్, ఓల్లేపు గంగాధర్, బీదండ్ల గంగారం, తిమ్మయ్య, కుమార్, కుంచేపు ఆనంద్, పల్లపు శ్రీనివాస పాల్గొన్నారు






## హామీలన్నీ నెరవేరుస్తున్నాం

### - నుడా చైర్మన్ కేశ వేణు

ప్రజాజ్యోతి నిజామాబాద్ సిటీ: తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని నుడా ఛైర్మన్ కేశ వేణు అన్నారు. ప్రజాపాలన వారోత్సవాల్లో భాగంగా నగరంలో 9వ డివిజన్లోని యాదవసంఘంలో డివిజన్ అధ్యక్షుడు శోభన్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కేశవేణు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రతిఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఖుద్దూస్, సీనియర్ నాయకుడు నరాల రత్నాకర్, నంది వినయ్, జావేద్ అక్రం, రామకృష్ణ, రేవతి, సంతోష్, విక్కీ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# జల్సాలకు అలవాటు పడి బైక్ లు దొంగతనాలు

### మూడు బైకులు స్వాధీనం

### వన్ టౌన్ ఎస్ హెచ్ ఓ రఘుపతి




**ప్రజాజ్యోతి నిజామాబాద్ క్రైమ్:** జల్సాలకు అలవాటు పడి నిజామాబాద్ నగరంలో పార్కింగ్ చేసిన బైక్ లు దొంగతనం చేస్తున్న పాత నేరస్తుడు నవిపేట మండలం బినోల గ్రామానికి చెందిన యువకుడిని పట్టుకొని కోర్టులో హాజరు పరిచినట్లు వన్ టౌన్ ఎస్ హెచ్ ఓ రఘుపతి తెలిపారు. యువకుడిని విచారించగ తన నేరం ఒప్పుకొని, తాను దొంగతనం చేసిన వాహనాలు లను పోలీస్ లకు చూపించగా వాహనాలను నేరస్తుని దగ్గర నుండి స్వాధీనం చేసుకొని, నేరస్తున్ని అరెస్ట్ చేసి కోర్టు లో హాజరు పరిచారు. నేరస్తున్ని పట్టుకొని వాహనాలను సీజ్ చేయటం లో చక్కచక్యంగా వ్యవహరించిన ఏ ఎస్ ఐ. షకీల్, పి సీ గంగారాం, రవి లను ఉన్నతధికారులు అభిందించారు.

# యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విక్కీ యాదవ్ కు సన్మానం



**ప్రజాజ్యోతి నిజామాబాద్ సిటీ:** తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా విజయం సాధించిన విక్కీ యాదవ్ ను ఆదివారం ఘనంగా సన్మానించారు. నగరంలోని యాదవ సంఘం భవనంలో సత్కరించారు. కార్యక్రమంలో నగర యాదవ సంఘం అధ్యక్షుడు గుర్రం మల్లేశ్ యాదవ్, సాగర్ యాదవ్, దేవేందర్ యాదవ్, మురళి యాదవ్, రాజేందర్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మిర్చి కంపౌండ్ లో వ్యక్తి దారుణ హత్య

**ప్రజాజ్యోతి నిజామాబాద్ క్రైమ్:** నిజామాబాద్ నగరంలోని మిర్చి కంపౌండ్ లో యూసుఫ్(45) అనే వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. మహారాష్ట్రలోని నాందెడ్ కు చెందిన యూసుఫ్ తోపాటు మరో ఇద్దరు ఓ ట్రాన్స్ పోర్టు కార్యాలయం ఎదుట నిద్రించారు. ఉదయం యూసుఫ్ దారుణ హత్యకు గురికాగా, మిగతా ఇద్దరు వ్యక్తులు అక్కడ కనిపించలేదు. దుండగులు అతడిని గొంతుకోసి హతమర్చారు. ట్రాన్స్ పోర్టు యజమాని పోలీసులకు సమాచారం అందించగా వన్ టౌన్ ఎస్ హెచ్ వో రఘుపతి, ఎస్సై మొగులయ్య ఘటనాస్థలాన్ని పరిశీలించి విచారణ చేపట్టారు. డాగ్ స్క్వాడ్ ను రప్పించారు. యూసుఫ్ తోపాటు నిద్రించిన ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.



# మాదిగ జేఏసీ నిజామాబాద్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక



### - మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షులు బరికుంట శ్రీనివాస్ ఎన్నిక

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** నిజామాబాద్ జిల్లా మాదిగ జాయింట్ యాక్షన్ కమిటి అధ్యక్షుడిగా నిజామాబాద్ కు చెందిన బరికుంట శ్రీనివాస్ నియామకం అయ్యారు.ఆదివారం జరిగిన సమావేశంలోఈ ఎన్నిక జరిగింది.పిడమర్తి రవి నేతృత్వంలో మాదిగ జేఏసీ రాబోయే రోజుల్లో క్రియాశీల పాత్ర పోషించబోతుందని శ్రీనివాస్ పేర్కొన్నారు.జేఏసీ ఇంచార్జి గా మోతె భూమన్న అధికార ప్రతినిధి గా మాల్గాని శివ జిల్లా, ప్రధాన కార్యదర్శిగా ఉంగరాల రాజేశ్వర్, జోషఫ్, ఉపాధ్యక్షుడిగా దేవయ్య, ప్రకాష్, మహిళా విభాగ కన్వీనర్ బాయికాడి లత ఎన్నికయ్యారన్నారు



# బోర్గం గ్రామంలోని ఎస్సీ కాలనీలో తాగునీటి కొరత.



**రెంజల్, డిసెంబర్ 08(ప్రజాజ్యోతి ):** రెంజల్ మండల కేంద్రంలోని బోర్గం గ్రామంలో గల ఎస్సీ కాలనీలో తాగునీటి సదుపాయం లేక కాలనీవాసులు కాళీ బిందెలతో రోడ్డు ఎక్కారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుండి తమ కాలనీలో తాగునీటి సదుపాయం సరిగ్గా లేదని ఈ విషయంపై గ్రామపంచాయతీ కార్యదర్శికీ పలుమార్లు విన్నవించిన తమ గోసను పట్టించుకోవడంలేదని కాలనీవాసులు వాపోతున్నారు.కనీసం మిషన్ భగీరథ వాటర్ కూడా రెండు మూడు రోజులకు ఒక్కసారైనా రావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఈ విషయంపై దృష్టి సారించి తక్షణమే పరిష్కారం చేయాలని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమం లో కాలానివాసులు లక్ష్మణ్, కళ్యాణ్, గంగామణి, అనిత,దత్తవ్వ,పోసాని, తదితరులు పాల్గొన్నారు.

# నీలాలో ఉచిత వైద్య శిబిరం

**రెంజల్, డిసెంబర్ 08(ప్రజాజ్యోతి ):** రెంజల్ మండలం నీల గ్రామంలోని ఆదివారం రోజున లక్ష్మీ ప్రియా హస్పటల్ మరియు డిఆర్ ట్రేడర్స్ సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరంలో డాక్టర్ సంతోష్, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ చైతన్య,పాల్గొని రోగులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. ఈ శిబిరం ద్వారా 170 మంది వ్యాధిగ్రస్తులు లబ్ది పొందడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో డి ఆర్ ట్రేడర్స్ వ్యవస్థాపకులు దయాకర్ రెడ్డి, ఎజాస్ హైమద్, సూర్య ఆరోగ్య సంస్థ కార్యనిర్వాహన అధికారి రాజేంద్ర కుమార్, వినోద్, విక్రమ్, లక్ష్మీ ప్రియా హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ సమీర్ మరియు షాహి యూత్ సభ్యులు సద్దాం హైమద్,మెహరాజ్, తహ, సోను,ముసేఫ్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# మహా' విజయం ఎలా సాధ్యమైంది?

ఈ నెల 15న ప్రచురితమైన నా కాలమ్ శీర్షిక 'వెలలేని మాగాణి మహారాష్ట్ర'. బీజేపీ, శివసేన, ఎన్‌సీపీలతో కూడిన మహాయుతి కూటమి నవంబర్ 20 ఎన్నిక 'మహా' విజయం ఎలా సాధ్యమైంది? ఈ నెల 15న ప్రచురితమైన నా కాలమ్ శీర్షిక 'వెలలేని మాగాణి మహారాష్ట్ర'. బీజేపీ, శివసేన, ఎన్‌సీపీలతో కూడిన మహాయుతి కూటమి నవంబర్ 20 ఎన్నికలలో ఆ 'మాగాణి'ని గెలుచుకున్నది. ఆ విజయం తిరుగులేనిది అనడానికి నేనేమీ సంకోచించను. మహారాష్ట్ర శాసనసభలోని 238 సీట్లకు గాను 230 స్థానాలను మహాయుతి స్వాయత్తం చేసుకున్నది. మహాయుతి మహా విజయానికి ప్రధాన కారణమేమిటి? ఈ విషయమైపెద్ద చర్చ ప్రారంభమయింది. లడ్కీ బెహన యోజన (ఎల్‌బివై) కారణమని అత్యధికులు అంగీకరిస్తున్నారు. ప్రతి గృహిణికి (కుటుంబ వార్షిక ఆదాయం రెండున్నర లక్షల రూపాయల కంటే తక్కువగా ఉన్న పక్షంలో) నెలకు రూ.1500 చొప్పున ఆర్థిక సహాయం అందిస్తామని మహాయుతి వాగ్దానం చేసింది. ముఖ్యమంత్రి శిందే ప్రభుత్వం గత జూలై 1 నుంచి ఆ పథకాన్ని అమలుపరుస్తోంది. 2.5 కోట్ల మంది గృహిణులు ఎల్‌బివై లబ్ధిదారులుగా ఉన్నారు. తమను మళ్లీ ఎన్నుకున్న పక్షంలో ఆ ఆర్థిక సహాయాన్ని రూ.2100కు పెంచుతామని కూడా మహాయుతి హామీ ఇచ్చింది. లడ్కీ బెహన యోజన సంపూర్ణంగా విజయవంతమయింది. వ్యవసాయరంగంలో దురవస్థలు, పెచ్చరిల్లి పోతున్న నిరుద్యోగిత, గ్రామీణ మహిళలకు కొరవడిన ఉపాధి అవకాశాలు, గ్రామీణ వేతనాలు గొర్రె తోకలా ఉండిపోవడం, ద్రవ్యోల్బణం మొదలైన సమస్యలు ఆ ఆర్థిక సహాయ పథకం ప్రజలను విశేషంగా ఆకట్టుకునేలా చేశాయి. అయితే అదేమీ వినూత్న పథకమేమీ కాదు. అదొక అనుకరణ పథకం. మధ్యప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలలో ఇప్పటికే అమలవుతున్న పథకాలను అనుసరించి ఎల్‌బివైను రూపొందించారు. సరే, మహాయుతి ప్రధాన ప్రత్యర్థి ఎమ్‌వీఏ సైతం తాము అధికారంలోకి వస్తే ప్రతి పేద మహిళకు నెలకు రూ.3000 చొప్పున ఆర్థిక సహాయమందిస్తామని హామీ ఇచ్చింది. పాలక, ప్రతిపక్ష కూటముల వాదనలను తుల్యంగా చూస్తే లడ్కీ బెహన యోజన ఎన్నికలలో మహాయుతి విజయానికి దోహదం చేసిన నిర్ణయాత్మకమైన కారణమని నేను భావించడం లేదు.

ఒక ప్రచ్ఛన్న సందేశం మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలను ప్రభావితం చేసిందని నేను భావిస్తున్నాను. బీజేపీ నాయకత్రయం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌లు ఆ సందేశాన్ని మహారాష్ట్ర ఓటర్లకు చేరవేశారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శ్రేణులు ఆ సందేశాన్ని మరింత విపులంగా ప్రజల మనసుల్లో నాటాయి. బీజేపీ నాయకత్రయం రెండు నినాదాలనిచ్చారు. ఒకటి%–% 'ఏక్ హై తో సేఫ్ హై' (మనం ఒకటిగా ఉంటేనే సురక్షితంగా ఉంటాం)బీ రెండోది 'బాతేంగే తో కటేంగే' (విభజనలతో వినాశనమవుతాం). ఈ నినాదాలు తటస్థ




స్వభావంతో ఉన్నట్టు అనిపిస్తుంది కదూ. అయితే అదొక వంచనాత్మక తటస్థత. నిజానికి ఒక నిర్దిష్ట సామాజిక సమూహాన్ని ఉద్దేశించే ఆ నినాదాలనిచ్చారు. 'లవ్ జిహాద్', 'ఓట్ జిహాద్'పై భావోద్వేగాలను రెచ్చగొట్టే ప్రసంగాలు అడ్డు అదుపూ లేకుండా జరిగాయి. పాత నినాదాలు అయిన 'తుక్డే తుక్డే గ్యాంగ్', 'అర్బన్ నక్సల్స్'ను పునరుద్ధరించి విరివిగా ఉపయోగించుకున్నారు. ఈ సందేశాలను చాల చాకచక్యంగా వెలువరించారు. లక్ష్యంగా పెట్టుకున్న సామాజిక వర్గాలకు చేరేలా చేయడంలో సఫలమయ్యారు. ఇది గమనించిన తరువాత గత లోక్‌సభ ఎన్నికలలో బీజేపీ నాయకుల ప్రచారం గుర్తుకువచ్చింది. 'మీకు రెండు గేదెలు ఉంటే ఒకదాన్ని కాంగ్రెస్ పార్టీ తీసుకెళుతుంది. మీ మంగళసూత్రాలను సైతం తీసుకువెళతారు. అలా తీసుకు వెళ్లిన వాటినన్నిటినీ అధిక సంతానం ఉన్న వారికి ఇచ్చి వేస్తారు' అని మోదీ ప్రభృతులు ప్రచారం చేయలేదా?! బీజేపీ నాయకులు ఏ సామాజిక సమూహానికి ఆ సందేశాలను ఉద్దేశించారన్నది స్పష్టమే. ఆ లక్షిత సామాజిక సమూహానికి ఏ సామాజిక సమూహం నుంచి ప్రమాదం వాటిల్లనున్నదని నర్మగర్భితంగా చెప్పారన్నది కూడా తేటతెల్లంగా తెలుస్తూనే ఉన్నది. కాలమిస్ట్ ఆర్. జగన్నాథన్ (బీజేపీ సానుభూతిపరుడు) ఆ ప్రభావశీల నినాదాలను హిందూ ఓటర్లను సంఘటితం చేసేందుకు ఇచ్చారని అంగీకరించారు. ఈ ఏడాది విజయదశమి రోజున ఆరెస్సెస్ సర్ సంఘ్ ప్రచారక్ మోహన్ భాగవత్ వెలువరించిన ప్రసంగ సారాంశాన్ని ఆ కొత్త నినాదాలు ప్రతిధ్వనిస్తున్నాయి. మోహన్ భాగవత్ ఆ ప్రసంగంలో ఇలా అన్నారు: 'అసంఘటితంగా, బలహీనంగా ఉండిపోతే దుర్మార్గుల దురాగతాలను కొని తెచ్చుకోవడమే అవుతుందన్న సత్యాన్ని ప్రపంచ వ్యాప్తంగా ఉన్న హిందువులు అందరూ తెలుసుకోవాలి'. ఈ నినాదాలు, ప్రసంగాలు అన్నీ విద్వేషపూరిత ప్రచారంలోను, 'విభజించి గెలవడం' అనే ఎన్నికల వ్యూహంలో భాగమే.

ప్రతి దేశంలోను మైనారిటీ వర్గాలు ఉంటాయి. అవి మతపరమైనవి లేదా భాషా పరమైనవి లేదా జాతి పరమైనవి కావచ్చు. అమెరికాకు నల్ల జాతి ప్రజలు, లాటినోలుబీ చైనాకు ఉయిఘర్ ముస్లింలుబీ పాకిస్థాన్‌కు షియాలుబీ బంగ్లాదేశ్, పాకిస్థాన్‌లకు హిందువులుబీ శ్రీలంకకు తమిళులు, ముస్లింలుబీ ఆస్ట్రేలియాకు మూలవాసులుబీ ఇజ్రాయెల్‌కు అరబ్బులు, యూరోపియన్ దేశాలకు యూదులు, రోమాలు మైనారిటీ వర్గాలు. తమ మైనారిటీ వర్గాల భద్రతకు కౌన్సిల్ ఆఫ్ యూరోప్ 1998లో 'ఫ్రేమ్ వర్క్ కన్వెన్షన్ ఫర్ ది ప్రొటెక్షన్ ఆఫ్ నేషనల్ మైనారిటీస్'ను ఆమోదించింది తమ తమ సమాజాలలోని అన్ని వర్గాల మధ్య సమానత్వాన్ని పెంపొందించేందుకు, జాతీయ మైనారిటీల సంస్కృతి, అస్తిత్వాన్ని పరిరక్షించేందుకు ఈ ఒడంబడికను ఉద్దేశించారు. రాజనీతిజ్ఞుడు, సామాజిక తాత్వికుడు అయిన డాక్టర్ అంబేద్కర్ ఎంతో దూరదృష్టితో మైనారిటీల హక్కులను భారత రాజ్యాంగంలో పౌరుల ప్రాథమిక హక్కులుగా పొందుపరిచారు.

బంగ్లాదేశ్, పాకిస్థాన్‌లలో హిందువుల హక్కుల పరిరక్షణ విషయమై భారత ప్రభుత్వమూ, భారతీయులూ తరచు భావోద్వేగాలకు లోనవుతుంటారు. పొరుగు దేశాలలోని హిందువుల హక్కుల గురించి ప్రభుత్వ నాయకులు గట్టిగా మాట్లాడుతుంటారు. విదేశీ విశ్వవిద్యాలయాలలో భారత సంతతికి చెందిన విద్యార్థులకు ఎదురవుతున్న వేధింపుల గురించి కూడా మనం ఆందోళన చెందుతుంటాం. విదేశాలలోని హిందూ ఆలయాలు, సిక్కు గురుద్వారాలపై దాడులు జరిగినప్పుడు మనం బిగ్గరగా మండిపడుతుంటాం. అయితే విదేశాలు, మానవ హక్కుల సంఘాలు మన దేశంలోని మైనారిటీ వర్గాలకు ఎదురవుతున్న వేధింపుల గురించి ప్రస్తావించినప్పుడు, ప్రశ్నించినప్పుడు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ రంగంలోకి 'మా అంతర్గత వ్యవహారాలలో జోక్యం చేసుకోవద్దని' హెచ్చరిస్తుంది. ఇదొక నయవంచన ధోరణి, సందేహం లేదు. బంగ్లాదేశ్‌లో ఒక హిందూ సాధువును అరెస్ట్ చేశారుబీ ఇస్కాన్‌ను నిషేధించాలన్న డిమాండ్ పెరుగుతోంది. బంగ్లాదేశ్‌లో పరిణామాలకు ప్రతిస్పందనగా మన దేశంలోని ఒక మఠం అధిపతి 'ముస్లింలకు ఓటింగ్ హక్కులు నిరాకరించాలని' అన్నట్టు వార్తలు వచ్చాయి. ఒక ప్రజాస్వామ్య వ్యవస్థలో ఈ రెండు సంకుచిత వైఖరులు ఎంత మాత్రం ఆమోదయోగ్యం కావు. 'విభజించి గెలిచే' రాజకీయ క్రీడను ఎన్‌డీపీ కొనసాగిస్తున్న పక్షంలో మైనారిటీల సమస్య భారత్‌ను వెంటాడుతూనే ఉంటుంది. ఆ ఎన్నికల ఎత్తుగడ బ్రిటిష్ వలస పాలకుల కుటిల 'విభజించి పాలించు' వ్యూహానికి భిన్నమైనది కాదు.'విభజించి గెలిచే' రాజకీయ క్రీడను ఎన్‌డీపీ కొనసాగిస్తున్న పక్షంలో మైనారిటీల సమస్య భారత్‌ను వెంటాడుతూనే ఉంటుంది. ఆ ఎన్నికల ఎత్తుగడ బ్రిటిష్ వలస పాలకుల కుటిల 'విభజించి పాలించు' వ్యూహానికి భిన్న మైనది కాదు.

## పెన్షనర్స్ డే ను విజయవంతం చేయండి

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:



డిసెంబర్ 17న జాతీయ పెన్షన్స్ డే సందర్భంగా నిజామాబాద్ లోని న్యూ అంబేద్కర్ భవన్ నందు తెలంగాణ ఆల్ పెన్షనర్స్,రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెన్షనర్స్ డేని నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు కే. రామ్మోహన్రావు తెలిపారు. ఆదివారం మల్లు స్వరాజ్యం ట్రస్ట్ భవన్ నందు జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెన్షనర్స్ డే సందర్భంగా రెండు రోజులపాటు ఆటల పోటీలను రిటైర్డ్ ఉద్యోగులకు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. పెనషన్ అనేది ప్రాథమిక హక్కుగా గుర్తించిన దినంగా డిసెంబర్ 17న దేశవ్యా ప్తంగా పండుగలా జరుపుకుంటున్నట్లు ఆయన తెలిపారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల మూలంగా పెన్షన్ అనేది ప్రమాదంలో పడిందని దానిని కాపాడుకోవడం కోసం పునరా అంకితం అవటం కోసం ఈ కార్యక్ర మాన్ని నిజామాబాదులో పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు రిటైర్డ్ ఉద్యోగులం దరూ డిసెంబర్ 17 న్యూ అంబేద్కర్ భవన్ లో సభను విజయవంతం చేయవ లసిం దిగా కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అడిషనల్ కలెక్టర్ ఎస్ కిరణ్ కుమార్, జాతీయ రాష్ట్ర పెన్షనర్స్ యూనియన్ నాయకులు హాజరవుతున్నట్టు ఆయన తెలిపారు.

## సమస్యల పరిష్కారం కోసం నిరంతర పోరాటం




**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** ప్రైవేట్ విద్యా సంస్థల ఉపాధ్యాయులు, అధ్యాపకుల సమస్యల పరిష్కారం కోసం నిరంతర పోరాటం కొనసాగుతుందని పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి పోకల నాగయ్య వర్మ అన్నారు. నగరంలోని ప్రెస్ క్లబ్ లో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రైవేట్ ఉపాధ్యాయ, అధ్యాపకుల సమస్యల పరిష్కారం కోసం తాను 18 సంవత్సరాల నుంచి పోరాడుతున్నానని, అందరి మద్దతుతో మండలి ఎన్నికల బరిలో నిలుస్తున్నానని అన్నారు. తనను ఆదరించాలని కోరారు. సమావేశంలో టి పి టి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఆవుల రాజేశ్ యాదవ్,టీఎల్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సత్యనారాయణ రాజు, టీఎల్ఎఫ్ నిజామాబాద్ నగర అధ్యక్షుడు గజానంద్,జిల్లా నాయకులు నవీన్,శ్రీకాంత్,మురళి,విజయ్,శ్రీకాంత్ పాల్గొన్నారు.

## సీఎస్ఐ చర్చిలో కాంగ్రెస్ నాయకులకు సన్మానం



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:**జిల్లా కేంద్రంలోని సీఎస్ఐ చర్చిలో కాంగ్రెస్ ఏడాది ప్రజాపాలన ఉత్సవాల ఇన్ చార్జి సముద్రాల వేణుగోపాలచారి, నుడా చైర్మన్ కేశ వేణు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నరాల రత్నాకర్ ను ఘనంగా సన్మానించారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తోందని, చర్చిల మరమ్మతులకు కృషి చేస్తుందని, ఎటువంటి సమస్యలున్నా నుడా చైర్మన్ కేశ వేణు దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామన్నారు. సీఎస్ఐ చర్చి కమిటీ సభ్యులు రీవా జార్జ్, ఇన్ చార్జి రెవా ప్రకాశ్, రెవ కృపాకర్, ప్రధాన కార్యదర్శి సు ర్, కాంగ్రెస్ నాయకుడు బెన్సన్(బెన్నీ) తదితరులు పాల్గొన్నారు.